జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజల కోసం
కామారెడ్డి
గురువారం 30 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

# రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం

## - ఏఎస్పీ చైతన్య రెడ్డి




**రామారెడ్డి జనవరి 29 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి పట్టణంలో ఉన్న ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాలల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, కామారెడ్డి పట్టణ సిఐ, దేవునిపల్లి ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమాలకు సంబంధించి పలు సూచనలు, రోడ్డుపై వెళ్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు, మొదలగు విషయాలపై, మన జిల్లాలో జరిగిన కొన్ని రోడ్డు ప్రమాదాల వీడియోలను చూపిస్తూ, ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించడం జరుగుతుందని సూచించడం జరిగింది.




# ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచండి

రాజంపేట (కామారెడ్డి) జనవరి 29 (ప్రజా జ్యోతి) కామారెడ్డి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు ?? గ్రామాల్లో చేపట్టే ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని, జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీకి పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధి హామీ పథకం, నర్సరీలు, మరుగుదొడ్లు, ఆస్తిపన్ను, త్రాగునీరు, సి.సి. చార్జీలు తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ: నర్సరీల్లో నాటిన విత్తనాలు మొలకెత్తేలా ప్రతిరోజూ వాటరింగ్

భీమేశ్వర జాతరకు వచ్చి...

## అనంత లోకాలకు

- వాగు వద్ద ఎలాంటి హెచ్చరికలు, బోర్డులు వేయలేదు
- ఆలయ కమిటీ నిర్లక్ష్యం వల్లే నా కుమారుడు మృతి
- చైర్మన్ మహిపాల్ రెడ్డి పై యాక్షన్ తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో తండ్రి ఫిర్యాదు
- పుణ్యక్షేత్రం దగ్గర విషాద ఘటన



డబుల్ బెడ్ రూంల గోస

## రోడ్డెక్కిన లబ్దిదారులు...?



ఎసిబి వలలో..

## లింగంపేట్ ఎస్సై.... !



# మాజీ ఎమ్మెల్యేకు త్రిలింగేశ్వర ఆలయ క్యాలెండర్ అందజేత



**నాగిరెడ్డి పేట్,జనవరి 29 (ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగేశ్వర ఆలయ కమిటీ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ని బుధవారం నాగిరెడ్డిపేట్ మాజి జడ్పీటీసీ మనోహర్ రెడ్డి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ కు హైదరాబాద్ లోని తన నివాసంలొ అందచేశారు . ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ విశిష్టత తెలియాలనే ఉద్దేశ్యంతో ముద్రించబడిన ఈ క్యాలెండర్ ఎంతో బాగుందని, ఇంత ప్రాచీనమైన దేవాలయ క్యాలెండర్ తీసుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. మున్ముందు దేవాలయ అభివృద్ధికి పాటుపడతానని తెలియజేయడం జరిగింది. త్వరలోనే మరుగున పడిన ఆలయ విశిష్టతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరింత అభివృద్ధి దిశగా ప్రణాళికలు చేసి ప్రభుత్వానికి అందచేస్తానని తెలిపారు. .

## రాష్ట్రస్థాయికి ఎంపికైన బీ టాపర్స్ విద్యార్థులు




**రాజంపేట (కామారెడ్డి) జనవరి 29 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో కామారెడ్డి జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో వివేకానంద బీ టాపర్ పాఠశాల విద్యార్థులు హర్షిత, వృందా జైన్, రిషిక, సంజు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గురువేందర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ రవిరెడ్డి, ప్రిన్సిపాల్ చందుపట్ల శ్రీకాంత్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు దిలీప్, ఉపాధ్యాయులు ముదాం శ్రీధర్, శశిప్రీతం పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ జాన్ వెస్లీకి సన్మానం




**రాజంపేట (కామారెడ్డి) జనవరి 29 (ప్రజా జ్యోతి)**సంగారెడ్డిలో జరిగిన నాలుగు రోజుల సిపిఎం రాష్ట్ర మహాసభల అనంతరం సిపిఎం నూతన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కామ్రేడ్ జాన్ వెస్లీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కార్యదర్శివర్గం ఆయనను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ, జాన్ వెస్లీ సిపిఎం లో సమరశీల పోరాటాలు, మిలిటెంట్ ఉద్యమాలకు అనుకూలంగా ముందుండి పనిచేసిన నాయకుడని, ఆయన ఎన్నిక రాష్ట్ర రాజకీయాల్లో చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలు మరింత ఉత్సాహంతో ఉద్యమాలలో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసు లో ఒకరికి జైలు శిక్ష

**రామారెడ్డి జనవరి 29 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పరిధిలోని బాలికపై లైంగిక దాడి కేసు(పోక్సో)లో నేరస్తుడు అయిన షేక్ కరీం అలియాస్ కరిముల్లా,54 సం,గల వ్యక్తికి 05 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,రూ. 10వేలు జరిమానా విధిస్తూ కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం. దేవనిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన 10ఏళ్ల మైనర్ బాలిక 2020 సెప్టెంబర్ 27 న ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై కామారెడ్డి మండలం,రాజీవ్ గృహ కల్ప వడ్లూరు చెందిన షేక్ కరీం అలియాస్ కరిముల్లా బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై రోజువారి మాదిరిగానే మధ్యాహ్నం ఒకటి గంటలకు బీడీ కారుకనకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పడంతో 2020 సెప్టెంబర్ 27న స్థానిక దేవనిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు,సాక్ష్యాధారాలు,వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు అయిందని 5,సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,రూ. 10 వేలు జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును సరియగు పద్దతిలో విచారణ చేసిన అప్పటి కామారెడ్డి డిఎస్పి లక్ష్మీనారాయణ,సోమనాథం,ఎస్ఐ జ్యోతి,పోలీసు తరపున వాదనలు వినిపించిన



అదనపు ప్రాసిక్యూటర్ శేషు,కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత కామారెడ్డి ఏఎస్పీ చైతన్యరెడ్డి,ప్రస్తుత ఎస్ఐ రాజు,కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ టి. మురళి,కోర్ట్ కానిస్టేబుల్ దేవి చంద్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# కబ్జాకు గురైన ప్రధాన కాలువ భూమిని స్వాధీనపరుచుకుంటాం



## -డీఈఈ వెంకటేశ్వర్లు

**నాగిరెడ్డి పేట్,జనవరి29(ప్రజాజ్యోతి):** కబ్జాకు గురైన పోచారం ప్రధాన కాలువ భూమిని త్వరలో స్వాధిపరుచుకుంటామని నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం పోచారం ప్రధాన కాలువ గెట్టు భూమిని గ్రామానికి చెందిన కిషన్ రెడ్డి అక్రమంగా కబ్జా చేసాడని గ్రామానికి చెందిన జగన్ రెడ్డి పిర్యాదు మేరకు ఎల్లారెడ్డి ఈఈ మల్లేష్,తహశీల్ధార్ శ్రీనివాస్ రావు ఎడి సర్వేయర్ తో క్షేత్ర స్థాయిలో పరిశీలిన చేసి వాటి హద్దులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. కబ్జాదారుడు కబ్జా భూమిలో వరి నాటు వేసి పంటను సాగు చేస్తున్నట్లు వారు గుర్తించారు దింతో కబ్జా భూమిని స్వాధీనపరుచుకొన్నట్లు వారు తెలిపారు. ఈ భూమిలో కబ్జాదారులు చొరవడకుండా కాలువ గట్టు ఎత్తువరకు మట్టిని నింపుతామని అయన తెలిపారు.

# ఎసిబి వలలో లింగంపేట్ ఎస్సై....!

## - నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్సై




**నాగిరెడ్డిపేట్(లింగంపేట్),జనవరి 29 (ప్రజాజ్యోతి):** పోలీస్ స్టేషన్ అంటేనే ప్రస్తుతం అవినీతికి నిలయాలుగా మారిపోయే...! దొరికితే దొంగ, లేకుంటే దోరగా మారిపోతున్నారు. పోలీస్ స్టేషన్ బాసులు. పొద్దున్నుంచి సాయంత్రం వరకు వేల రూపాయలు కళ్ళు చూడందే వారు ఏ పనులు చేసి పెట్టడం లేదు. పోలీస్ శాఖకు పెద్ద మచ్చ తీసుకొచ్చి పెడుతున్నారు. గత ఏడాది రెండు నెలల్లోనే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇద్దరు ఎస్ఐలు లంచం తీసుకుంటూ పట్టుపడ్డారు. జనవరి 6న మహబూబాబాద్ తొర్రూర్ సీఐ నాలుగు లక్షల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. ఇది జరిగిన పది రోజుల్లోనే నల్గొండ జిల్లా తిరుమలగిరి ఎస్సై నరేష్, కానిస్టేబుల్ నాగరాజు వ్యాపారం చేసి వ్యక్తి వద్ద నుంచి మూడు లక్షల రూపాయల లంచం డిమాండ్ చేయగా వ్యాపారి లక్ష 30 రూపాయలు ఎస్ఐకి ఇస్తుండగా మంగళవారం సాయంత్రం ఎసిబి అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఇది జరిగిన 24 గంటలు గడవకముందే కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం స్థానిక ఎస్సై సుధాకర్ లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కారు. వాహనాలు అమ్మకాలు, కొనుగోలు చేసే ఓ వ్యాపారి నుంచి వాహనానికి రూ. 12వేల చొప్పున లంచం అడిగిన ఎస్సై నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రుక్మిణి చాంబర్ (హనుమాన్ జంక్షన్) ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం రూ. 12,500/– లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారుఎస్సై సుధాకర్? లీవ్?పై నిజామాబాద్?కు వచ్చినట్లు సమాచారం లింగంపేట మండలంలో సుధాకర్ కంటే ముందు గత రెండు నెలల కిత్రం ఇదే స్టేషన్?లో పనిచేసిన ఎస్సై అరుణ్? కుమార్? ఓ కేసు విషయంలో రూ. 20వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో సుధాకర్ బాధ్యతలు తీసుకున్నారు. ఆరు నెలల్లోనే సుధాకర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కడం పోలీస్ శాఖలో చర్చనీయంగా మారింది.



# భక్తులతో కిటకిటలాడిన రాజరాజేశ్వర స్వామి దేవాలయం

## - రాజరాజేశ్వర స్వామి నంది చిట్యాల





**తాడ్వాయి జనవరి 29 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలంలోని చిట్యాల గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో భక్తులతో బుధవారం కిటకిటలాడింది. ఉదయం 5 గంటల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివునికి రుద్రాభిషేకాలు , బిల్వ దళాలతో, పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ వారు శివ స్వాముల కోసం ప్రత్యేకంగా బిక్ష నిర్వహించరు. దాదాపు 200 మంది శివ స్వాములు, వెయ్యి మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఉదయం 5 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు తావివ్వకుండా, అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో స్వామివారికి చిట్యాల భజన మండలి భక్త బృందంతో కీర్తనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల పాత వారి కుటుంబీకులు, చిట్యాల గ్రామం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థిని పై కోతి దాడి



**రామారెడ్డి జనవరి 29 (ప్రజా జ్యోతి )** కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామంలోని మినీ గురుకుల వసతి గృహంలో ఓ స్టూడెంట్పై కోతి దాడి చేసింది. దీంతో వసతి గృహంలో అందుబాటులో ఉండే వైద్య సిబ్బంది తో ఆ విద్యార్థినికి వైద్య సేవలు అందించాల్సి ఉండగా విద్యార్థిని తల్లికి ఫోన్ చేసి చికిత్స చేయించడానికి రావాలని సూచించారు. ఈ విషయమై స్థానిక రిపోర్టర్ వసతి గృహం హెచ్ఎం ప్రియదర్శిని ప్రశ్నించగా కొద్దిగా చేతికి గాయం చేసిందని, చికిత్స అందిందని, తమ వసతి గృహంలోకి ఎవరికీ అనుమతి లేదన్నారు. మీరు వసతి గృహాన్ని చూడాలంటే గురుకుల ఆర్సి పర్మిషన్ తీసుకోవాలన్నారు. మీరు వెళ్లిపోవాలని లేదంటే ఎమ్మెల్యే పీఏకు చెబుతాననంటూ బెదిరించడం కొసమెరుపు.? దీంతో ఆ హెచ్ఎం తీరుపై పలువురు తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేశారు. గతంలో సైతం సబ్ కలెక్టర్ ఈ వసతి గృహాన్ని పరిశీలించి సిబ్బంది పై అసహనం వ్యక్తం చేశారు. ఈ వసతి గృహాన్ని పర్యవేక్షించడానికి వెళ్తే హెచ్ఎం నిరాకరిస్తుందని, బెదిరింపులకు పాల్పడుతుందని, వసతి గృహంలో సమస్యలు లేకపోతే పరిశీలిస్తే సమస్య ఏంటని..? విద్యార్థి సంఘాల ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు వసతి గృహన్ని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని స్టూడెంట్స్ ఫేరెంట్స్, మేధావి వర్గం కోరుతున్నారు.

# ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచండి




**రాజంపేట (కామారెడ్డి) జనవరి 29 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు ?? గ్రామాల్లో చేపట్టే ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని, జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీకి పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధి హామీ పథకం, నర్సరీలు, మరుగుదొడ్లు, ఆస్తిపన్ను, త్రాగునీరు, సి.సి. చార్జీలు తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ: నర్సరీల్లో నాటిన విత్తనాలు మొలకెత్తేలా ప్రతిరోజూ వాటరింగ్ చేయాలన్నారు. నిరుపేదలకు మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో ఆస్తిపన్ను వసూళ్లలో ఇప్పటికే 70 శాతం వసూలు కాగా, మిగతా పెండింగ్ వచ్చే నెల 15లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న సి.సి. చార్జీలు చెల్లింపుల కోసం పంచాయతీ కార్యదర్శులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో వరి ధాన్యం సేకరణలో రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్నట్లు వెల్లడించిన కలెక్టర్, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో యంత్రాంగం ఇదే సమర్థతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓలు రంగనాథ్ రావు, ప్రభాకర్, జడ్పీ సీఈవో చందర్, ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



## భీమేశ్వర జాతరకు వచ్చి...

# అనంత లోకాలకు

- వాగు వద్ద ఎలాంటి హెచ్చరికలు, బోర్డులు వేయలేదు
- ఆలయ కమిటీ నిర్లక్ష్యం వల్లే నా కుమారుడు మృతి
- చైర్మన్ మహిపాల్ రెడ్డి పై యాక్షన్ తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో తండ్రి ఫిర్యాదు
- పుణ్యక్షేత్రం దగ్గర విషాద ఘటన



**తాడ్వాయి జనవరి 29 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలం సంతాయి పేట్ భీమేశ్వర వాగులో మునిగి యువకుడు మరణించిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ గుడి తండా కు చెందిన రావత్ శేఖర్ (16) కుటుంబ సభ్యులతో కలిసి భీమేశ్వరాలయం పుణ్యక్షేత్రానికి వచ్చారు. ఉదయాన్నే కుటుంబ సభ్యులతో వచ్చి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులతో రావాత్ శేఖర్ ఈత కొట్టడానికి వాగులోకి దిగాగా , కొద్ది దూరం లోతులోకి వెళ్ళగా ప్రమాదవశత్తు అక్కడే మునిగి మృతి చెందాడు. అక్కడే ఉన్న మరో యువకుడు కుటుంబ సభ్యులకు తెలుపగా, వాగులో గాలించగా మృతదేహం దొరికింది . మరణించిన బాలుడి తండ్రి మాట్లాడుతూ... భీమేశ్వర ఆలయ కమిటీ వారు ఎలాంటి వాగులో హెచ్చరికలు గాని లోతట్టు ప్రాంతం బోర్డులు కానీ వేయలేదని, ఎలాంటి హెచ్చరికలు వేయకపోవడం వల్లనే నా కుమారుడు మరణించాడని తండ్రి ఫిర్యాదు మేరకు ఆలయ కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి పై యాక్షన్ తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో రామావత్ రాజు ఫిర్యాదు చేయడం జరిగింది. మృతదేహాన్ని కామరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారాని తెలిపారు.

# డబుల్ బెడ్ రూంల గోస రోడ్డెక్కిన లబ్దిదారులు...?



**రామారెడ్డి జనవరి 29 (ప్రజా జ్యోతి )** డబుల బెడ్ రూంలను పంపిణీ చేయాలని లబ్దిదారులు , బుధవారం రోడ్డెక్కి ధర్నా చేశారు. ఈ సందర్భంగా అర్హుల జాబితాలో ఉన్న లబ్దిదారులు మాట్లాడుతూ... గణ తంత్ర దినోత్సవం నాడు ఎమ్మెల్యే మదన్ మోహన్ డబుల్ బెడ్ రూం లబ్దిదారులకు అర్హత పత్రాలు కొంత మందికి మాత్రమే పంపిణీ చేశారని, మిగిలిన లబ్దిదారులకు పంపిణీ చేయలేదని, ఈ విషయమై గత రెండురోజులుగా తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో రోడ్డెక్కి బైటాయించామని తెలిపారు. అరగంటకు పైగా రోడ్డుపై లబ్దిదారులు బైటయించడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న స్థానిక డిటి చరణ్ సింగ్, ఎస్ఐ బొజ్జ మహేష్ లు ఆందోళన చేస్తున్న లబ్ధిదారుల వద్దకు చేరుకున్నారు. డిటి వారితో మాట్లాడుతూ ఎవ్వరూ ఆందోళన చెందవద్దని, లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం పత్రాలు సిద్దం చేయడం జరుగుతోందని, అధికారుల సంతకం కాగానే సోమవారం నుంచి అర్హుల జాబితాలో ఉన్న లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ల పత్రాలను, తాళాలను అందజేయడం జరుగుతోందని వివరించడంతో లబ్దిదారులు ఆందోళన విరమించి వెళ్ళిపోయారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

